నేడు డయల్ యువర్ డీఎం

మెట్‌పల్లి, నవంబర్ 14: మెట్‌పల్లి పరిసర ప్రాంత ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనల కోసం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం దేవరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే, డిపో అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

కోరుట్ల, నవంబర్ 14: కోరుట్ల డిపోలో శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ గురువారం పేర్కొన్నారు. సెల్ నంబర్ 83745 34961కు ఫోన్ చేసి తమ సమస్యలు, సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

జగిత్యాల, నవంబర్ 16: జగిత్యాల డిపోలో శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జీ సునీత తెలిపారు. జగిత్యాల డిపో పరిధిలోని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

విద్యార్థులకు షూ అందజేత

వెల్గటూర్, నవంబర్ 14: ఎండపల్లి మండలం గొడిశెలపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోదావరిఖనికి చెందిన పిన్నింటి రవీందర్ రెడ్డి-సరళ దంపతులు తమ మనుమడు సమర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని రూ. 50 వేల విలువైన షూలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయ, ఎస్ఎంసీ చైర్మన్ లత, ఉపాధ్యాయులు మూగు హరినాథశర్మ, ఆరెపల్లి కుమారస్వామి, నస్పూరి రాజేశం, పెందోట లలిత, రాంప్రసాద్, కిశోర్, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, శారద, భారతి, పిన్నింటి రవీంద్రారెడ్డి, దేవేందర్ రెడ్డి, సరళ, ప్రశాంతి, రేణుక పాల్గొన్నారు .

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

మేడిపల్లి, నవంబర్ 14: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు కొండ కిషన్‌గౌడ్ గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. కిషన్‌గౌడ్ పార్థివ దేహాన్ని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు సందర్శించి, నివాళులర్పించారు. అలాగే, భీమారం మండలం కమ్మరిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వన్నెల దశగౌడ్ కుమారుడు సంజీవ్ ఇటీవల మృతి చెందగా వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కల్లెడ శంకర్, డైరెక్టర్ ఎండీ గాజీ పాషా, నాయకులు హరీశ్‌రెడ్డి, ఆదిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ పేరిట మోసం

- జల్సాల కోసం సైబర్ నేరాలు
- పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, నవంబర్ 14: బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ పేరిట సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్ల ముఠా జగిత్యాల జిల్లా పోలీసులకు చిక్కింది. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులను పట్టుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం సీఐ నిరంజన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ వైద్యుడిని రెండు నెలల క్రితం స్టాక్ మార్కెట్ బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ పేరిట సైబర్ నిందితులు నమ్మించి అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.69 లక్షలు కాజేసినట్లు తెలిపారు. తాను మోసపోయినట్లు తెలుసుకున్న వైద్యుడు సైబర్‌క్రైమ్‌తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సైబర్ క్రైంను తీవ్రంగా పరిగణించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలతో మెట్‌పల్లి డీఎస్పీ ఆధ్వర్యంలో మెట్‌పల్లి, కోరుట్ల సీఐలు నిరంజన్‌రెడ్డి, సురేశ్ బాబు, మేడిపల్లి ఎస్ఐ శ్యామ్‌రాజు, ఆర్ఎస్ఐ దినేశ్‌కుమార్, సిబ్బంది మహేశ్, రాజేందర్, పురుషోత్తంతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ (నిలుపుదల) చేసి, అందులో ఉన్న రూ.10 లక్షలను మెట్‌పల్లి కోర్టు ఆదేశాలతో బాధితుడి ఖాతాలో జమ చేశారు. అలాగే, మరో రూ.24 లక్షలు రీఫండ్ చేయడానికి ప్రాసెస్ కొనసాగుతున్నది. నిందితులు పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్, జలంధర్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీస్ బృందం పక్కా ప్రణాళికతో అక్కడికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మొదటి నిందితుడు సుమేశ్‌కపూర్‌ది జలంధర్ పట్టణం. అతను వివిధ బ్యాంకుల్లో బ్రోకర్‌గా పనిచేస్తూ అప్పులు ఇప్పిస్తూ కమీషన్లతో బతుకుతుండగా, రెండో నిందితుడు రాజీవ్‌సింగ్, మూడో నిందితుడు జతీందర్‌కుమార్ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. ఈ ఇద్దరు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్‌లోని ఆసియన్ న్యూట్రిషన్ కంపెనీలో సేల్స్‌మేనేజర్లుగా పనిచేసేవారు. ఉద్యోగాల ద్వారా వచ్చే డబ్బులు తమ అవసరాలకు, జల్సాలకు సరిపోకపోవడంతో ఈ ముగ్గురు కలిసి సులువుగా డబ్బులు సంపాదించాలనే వ్యూహం పన్నారు. ఈ క్రమంలోనే వీరికి పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లోని యూనియన్ బ్యాంకులో పనిచేసే అర్జున్ చౌహాన్‌తో పరిచయం ఏర్పడింది. బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం చేసి ప్రజల బ్యాంకు ఖాతాల నుంచి నగదును తమ ఖాతాల్లోకి మళ్లించి, వాటిని వేరే దేశానికి పంపిస్తామని, వాటిపై 2 శాతం కమీషన్ వస్తుందని చెప్పి అందుకు కావాల్సిన బ్యాంకు ఖాతాలను సమకూర్చాలని అర్జున్ చౌహాన్ చెప్పడంతో, సదరు ముగ్గురు నిందితులు ఒప్పుకున్నారు. ఆ వెంటనే సుమేశ్‌కపూర్ జేబీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పేరుమీద ఎస్ బ్యాంకులో కరెంటు ఖాతా తెరవగా అందులోకి మెట్‌పల్లి పట్టణానికి చెందిన వైద్యుడి ఖాతా నుంచి కాజేసిన రూ.24 లక్షలు మళ్లించారు. అర్జున్ చౌహాన్ సూచనతో ఆ డబ్బులను డ్రా చేసి వేరే దేశంలో ఉండే రాజ్ అనే నిందితుడికి పంపించారు. అందుకు రాజ్ అనే నిందితుడి నుంచి కమీషన్ కింద రూ.2 లక్షలు తిరిగి రావడంతో ఆ డబ్బులను ముగ్గురు నిందితులు తమ అవసరాలకు వాడుకున్నారు. ఇలా దేశవ్యాప్తంగా అనేక మందిని బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం చేస్తూ వచ్చిన డబ్బులను దుబాయిలోని ఓ ముఠా ద్వారా లావాదేవీలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కమీషన్ కోసం బ్యాంకు ఖాతాలను సమకూర్చే ఈ ముగ్గురి నిందితులను ఈ నెల 11న జలంధర్‌లోని సుమేశ్‌కపూర్ ఇంటి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నేరం చేసేందుకు ఉపయోగించిన వివిధ బ్యాంకులకు చెందిన 15 ఖాతాలు, 10 చెక్‌బుక్‌లు, 20 క్రెడిట్, డెబిట్ కార్డులు, 2 మొబైల్ ఫోన్లు, 2 ల్యాప్‌టాప్‌లు, 14 సిమ్‌కార్డులు, తదితర వాటిని సీజ్ చేశారు. సుమేశ్‌కపూర్, రాజీవ్‌సింగ్, జతిందర్‌కుమార్‌ను జలంధర్‌లోని కోర్టులో హాజరుపర్చగా ట్రాన్సిట్ వారంట్ మీద మెట్‌పల్లికి తరలించారు. దర్యాప్తు అనంతరం గురువారం మెట్‌పల్లి కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అలాగే, పరారీలో ఉన్న మిగతా నిందితులను ప్రత్యేక పోలీస్ బృందం పట్టుకుంటుందని సీఐ నిరంజన్ రెడ్డి వివరించారు. సైబర్ నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

రాయికల్: కేజీబీవీలో గురువులతో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

జగిత్యాల రూరల్: కేజీబీవీలో..

ఘనంగా బాలల దినోత్సవం

మెట్‌పల్లి రూరల్/మారుతీనగర్/ఇబ్రహీంపట్నం/ జగిత్యాల టౌన్/ టవర్ సర్కిల్/ రూరల్/ సారంగాపూర్/ కోరుట్ల/ కోరుట్ల రూరల్/ కొడిమ్యాల/మేడిపల్లి/కథలాపూర్/రాయికల్/ పెగడపల్లి/ వెల్గటూర్/ మల్లాపూర్, నవంబర్ 14: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అలాగే, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 'ఏఎంసీ' చిచ్చు

- చైర్మన్ పదవి దక్కలేదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి అలక
- ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గైర్హాజరు
- దళితుడినన్న కారణంతోనే వైస్‌చైర్మన్ ఇవ్వలేదని యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ ఆవేదన
- సోషల్ మీడియాలో పోస్టు వైరల్

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 14 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రేపింది. నామినేటెడ్ పదవుల్లో పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు మధ్య ఆది నుంచీ ఆధిపత్య పోరు నెలకొంది. కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ఏఎంసీ పాలకవర్గాలను నర్సింగరావు సూచించిన వారికే కేటాయించారని, మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పదవిని తన అనుచరుడైన కూన గోవర్ధన్‌కు కేటాయించాలని సుజిత్‌రావు అధిష్టానానికి గట్టిగా డిమాండ్ చేసినట్టు తెలిసింది. దీంతో తీవ్ర జాప్యం తర్వాత ప్రభుత్వం గోవర్ధన్‌నే చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. నర్సింగరావు చైర్మన్‌గా ప్రతిపాదించిన తన ముఖ్య అనుచరుడు, పార్టీ మెట్‌పల్లి మండలాధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డికి వైస్‌చైర్మన్ పదవితో సరిపెట్టారు. మరోవైపు తనకు వైస్‌చైర్మన్ పదవి ఇస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు హామీలిచ్చి డైరెక్టర్ పదవిని ఇచ్చి మోసం చేశారని యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్, వేంపేట మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. సొంత పనులు సైతం మానుకొని పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్నానని, పార్టీ కోసం జైలుకు వెళ్లి ఆర్థికంగా నష్టపోయానని, తాను దళితుడిననే వైస్ చైర్మన్ పదవి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో గురువారం చేసిన పోస్టు కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. మరోవైపు ఏఎంసీ చైర్మన్‌గా గోవర్ధన్ చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వైస్‌చైర్మన్‌గా నియామకమైన అంజిరెడ్డి గైర్హాజరై తన అసంతృప్తిని బాహాటంగా వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మెట్‌పల్లి ఏఎంసీ పాలకవర్గ ఏర్పాటుతో నియోజకవర్గ కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలు బహిర్గతమయ్యాయి.

ఏఎంసీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి, నవంబర్ 14: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కూన గోవర్ధన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయనను పలువురు శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుజిత్‌రావు, పాటు కిసాన్ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి, కుతుబొద్దీన్, అందె భవితరాణి, కల్లెడ గంగాధర్, రుత్త నారాయణ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ నిర్ధారణ పరీక్షలు

మెట్‌పల్లి, నవంబర్ 14: పట్టణంలోని పలు కూడళ్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ నెలాఖరు వరకు ఉచితంగా శిబిరాలను ఏర్పాటు చేసి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డా. దిలీప్‌రావు, క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి గుండా రాకేశ్, కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్, జోనల్ చైర్మన్లు గడ్డం శంకర్‌రెడ్డి, వడ్లపల్లి శ్రీనివాస్, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, పోహర్ తుకారాం, ఆంజనేయులు, వెల్ముల శ్రీనివాస్‌రావు, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 14: జీవన శైలిని మార్చుకోవడం ద్వారా మధుమేహం దరిచేరకుండా చూసుకోవచ్చని లయన్స్ క్లబ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్‌రావు సూచించారు. పట్టణంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2కే రన్ నిర్వహించారు. అనంతరం పలువురికి ఉచితంగా మధుమేహం నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి నరేందర్, కోశాధికారి జగపతిరెడ్డి, ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, మధు, కిశోర్, ప్రవీణ్, ఉషాకిరణ్, జగన్, జీవన్‌రెడ్డి, చంద్రమోహన్ తదితరులున్నారు.

ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో రథయాత్ర

సారంగాపూర్, నవంబర్ 14: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ధర్మజాగరణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి జిల్లా ప్రముఖ్ వేముల రాంరెడ్డి, జిల్లా సమన్వయకర్త సిద్ధం మహేశ్, తుమ్మనపెల్లి రంజిత్, నెల్లి మల్లేశ్, సురేందర్, రవీందర్, చక్రపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ చైర్మన్‌కు సత్కారం

రాయికల్, నవంబర్ 14: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సహకార వారోత్సవాల్లో రాయికల్ సహకార సంఘం చైర్మన్ ఏనుగు మల్లారెడ్డిని సన్మానించారు. నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సంఘంగా రాయికల్ పీఏసీఎస్ అవార్డు సాధించింది. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సీఈవో రవికుమార్‌ను విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శాలువాలతో సత్కరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మల్యాల(కొడిమ్యాల), నవంబర్ 14: మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డీఎస్పీ రఘుచందర్ పరిశీలించారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మల్యాల సీఐ నీలం రవి, తహసీల్దార్ మునీందర్, ఎస్ఐ నరేశ్‌కుమార్, ఆర్ఐ తిరుపతి పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

జగిత్యాల, నవంబర్ 14: కోరుట్ల పట్టణంలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం నాయకులు గర్వందుల రమేశ్, నాయక్, సిరికొండ చంద్రయ్య, శేఖర్, ఋగ్గయ్య, సుజాత, లత, వెంకటమ్మ, తిరుపతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

జగిత్యాల అర్బన్, నవంబర్ 14: జగిత్యాల పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా తాగునీటి సరఫరా కోసం చేపడుతున్న పనులకు గురువారం నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగిత్యాల పట్టణాన్ని స్మార్ట్ సిటీ పథకంలో చేర్చాలని, యావర్ రోడ్డు విస్తరణకు నిధులు కేటాయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, ఈఈ సంపత్‌రావు, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డీఈ వరుణ్, ఏఈలు, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌కు సత్కారం

కోరుట్ల, నవంబర్ 14: పట్టణంలోని కోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా ఇటీవల నియమితులైన గోనె రాజేష్‌ఖన్నాను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు రోజా, సురేశ్, రమణామూర్తి, సత్యార్థ ప్రకాశ్, కిశోర్, సదాశివరాజు, శ్రీపతిరావు, రమేశ్, ఆంజనేయులు, రాంగోపాల్, నవీన్, నరేందర్, ఫసీ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత


నియామక పత్రం అందజేస్తున్న ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి

మెట్‌పల్లి, నవంబర్ 14: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలక వర్గం ఖరారైన విషయం తెలిసిందే. అయితే, గురువారం సాయంత్రం కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన నవీన్, పల్లి చంద్రశేఖర్‌గౌడ్‌కు కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి నియామక పత్రాలను అందజేశారు.

బీటులో దినుసుల కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, నవంబర్ 14: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 2200, గరిష్ఠ ధర రూ. 2415 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి రూ. 2011-2075, బీపీటీ రూ. 2100-2240, హెచ్ఎంటీ రూ. 2150-2215, జేఎస్ఆర్ రూ. 2050-2630 చొప్పున ధర పలికినట్లు వివరించారు.

క్రీడా దుస్తుల పంపిణీ

కథలాపూర్, నవంబర్ 14: ఇప్పపెల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను మండలోజి శ్రీనివాస్,ఎస్ఐ నవీన్‌కుమార్ చేతులమీదుగా గురువారం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, కనపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

జగిత్యాల రూరల్, నవంబర్ 14: చలిగల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని దూడగమ్య రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి తెలిపారు. గురువారం గమ్యను ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి, పీడీ వెంకటలక్ష్మి, పాఠశాల చైర్‌పర్సన్ నీరటి సుకన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT : HUZURABAD
E.P. No. 10 of 2023
In
O. S. No. 48 of 1996
Between:
Kankanala Rami Reddy & another
...Petitioners/D.Hrs.
And
V. Kotilingam (died) per LRs V. Laxmi & others
...Respondents/J.Drs.
To,
R-4: Velagandula Sampath, S/o. late Kotilingam, aged 30 years, Occ: Business,
R-7: Velagandula Basavalingam, S/o. late Kotilingam, aged 21 years, Occ: Business, both are R/o. H.No. 11-33, Indira Marg locality of Huzurabad town Karimnagar District.
WHEREAS the above named petitioners/D.Hrs. have made application to court for execution of Decree in suit No. 48/1996, against you, the notice sent to you through court and registered post are returned as un-served.
Take notice that the above E.P. is stand posted on 03-12-2024 at 10:30 a.m., for your appearance and Counter, if any. You are hereby directed to appear in person or through pleader, on the afore mentioned court, without fail. In case of making your default the E.P. will be heard and determined in your absence.
// By order of the Court //
Sd/- B. PRAKASH REDDY,
Counsel for the Petitioners/D.Hrs.
Karimnagar. Cell: 95027 17373.

జీవనశైలిలో మార్పుతోనే మధుమేహం నియంత్రణ

జగిత్యాల, నవంబర్ 14: ప్రతి ఒక్కరూ జీవనశైలిని మార్చుకొని సంతులిత ఆహారం తీసుకోవడం పాటు వ్యాయామం చేస్తే మధుమేహాన్ని నియంత్రించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఐఎంఏ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రజలకు మధుమేహంపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. మధుమేహం లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, మధుమేహాన్ని తొలి దశలోనే గుర్తించడం ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం వైద్యుడు శ్రీధర్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ హేమంత్, డాక్టర్ చక్రధర్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అనంతరం శిబిరంలో సుమారు 112 మందికి మధుమేహం నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ సుధీర్ కుమార్, మహిళా ప్రతినిధి డాక్టర్ రజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి సర్కారు కృషి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 14: సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర సర్కారు కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం నిర్వహించిన అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, జిల్లాలోని సహకార సంఘాలు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పంటల మార్పిడి దిశగా రైతులను సహకార సంఘాల సభ్యులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో తొలిసారి సహకార వారోత్సవాలను నిర్వహించిన జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ అభినందించారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, నాణ్యత గల బియ్యాన్ని అందజేసే దిశగా సహకార సంఘాలు ఆలోచించాలన్నారు. డీసీఎంఎస్ అధ్యక్షుడు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో సహకార సంఘం పాత్రను కొనియాడారు. నాబార్డ్ డీడీ ఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధికి నాబార్డ్ తోడ్పాటునందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రామచందర్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా, జిల్లాలోని ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ద్రవ రూపంలో యూరియా, పురుగు మందులు పిచికారీ చేసేందుకు సబ్సిడీపై ఇఫ్కో వారు అందజేసిన డ్రోన్ల ప్రదర్శనను ప్రభుత్వ విప్, జగిత్యాల ఎమ్మెల్యే, కలెక్టర్, సహకార సంఘాల అధ్యక్షులు, అధికారులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ డ్రోన్ల సేవలను మరిన్ని సంఘాలకు విస్తరించాలని కోరారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

జగిత్యాల టౌన్, నవంబర్ 14: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘ